తీరొక్క మండపాలు..

- నేటినుంచి దేవీశరన్నవరాత్రి ఉత్సవాలు
- వైవిధ్యంగా అమ్మవారి మండపాల ఏర్పాటు
- పూజలందుకోనున్న దుర్గామాత అమ్మవారు

కల్వకుర్తి రూరల్, అక్టోబర్14: కల్వకుర్తి పట్టణంతోపాటు మండలంలోని ఆయా గ్రామాల్లో దేవీశరన్నవరాత్రి ఉత్సవాలు ఆదివారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఉత్సవాల్లో భాగంగా గ్రామాల్లో అమ్మవారిని ప్రతిష్ఠించేందుకు తీరొక్క మండపాలు ముస్తాబయ్యాయి. నగరాల మాదిరిగా గ్రామాల్లో అమ్మవారి నవరాత్రి ఉత్సవాలకు ప్రత్యేకంగా మండపాలను వైవిధ్యంగా ఏర్పాటు చేసి ఉత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు. మండపం ఎదుట విద్యుద్దీపాలు, ప్రత్యేక దీపాలను ఏర్పాటు చేశారు. ప్రతినిత్యం అమ్మవారిని ఒక్కో అలంకారంలో అలంకరించి పూజలు చేస్తారని నిర్వాహకులు పేర్కొంటున్నారు. ఆదివారం నుంచి దేవీశరన్నవరాత్రులు ప్రారంభంకానున్నాయని నవరాత్రుల అనంత రం అమ్మవారిని నిమజ్జనం చేస్తారని నిర్వాహకులు పేర్కొంటున్నారు.

కళ్యాణ్‌నగర్‌లో ముస్తాబైన మండపం

ఉత్సవాలకు మండపాలు సిద్ధం

వెల్దండ, అక్టోబర్ 14: దేవీశరన్నవరాత్రి ఉత్సవాలల్లో భాగంగా దుర్గామాత అమ్మవారి విగ్రహాల ఏర్పాటుకు మం డపాలు సిద్ధమయ్యాయి. మండల కేంద్రంతోపాటు కొట్ర, పెద్దాపూర్, చెర్కూర్, పోతేపల్లి తదితర గ్రామాల్లో అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠాపన మండపాలను శోభయామానంగా ముస్తాబు చేశారు. మండలంలో నవరాత్రి ఉత్సవాలను యువజన సంఘా లు, దసరా నవరాత్రి ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో 9రోజుల పాటు పూజలు, భజనలు, కోలాటాలు, ఇతర సాంస్కృతిక కార్యక్రమాలతో కనులపండువగా నిర్వహించనున్నారు. వివిధ సెట్టింగ్‌లతో మండప ప్రాంగణాలు ఉత్సవాలకు సిద్ధం చేశారు. నేటి నుంచి అమ్మవారు నిత్యపూజలు అందుకోనున్నారు.

గాంధీనగర్‌లో ముస్తాబైన మండపం

కొట్రలో ముస్తాబవుతున్న అమ్మవారి మండపం

గాయపడ్డ వ్యక్తికి బీఆర్ఎస్ నాయకుల ఆర్థికసాయం

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం అందజేస్తున్న మాడ్గుల బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు యాదయ్యగౌడ్, నాయకులు

వెల్దండ, అక్టోబర్ 14: మాడ్గుల మండల కేంద్రానికి చెందిన రైతు మల్లయ్యగౌడ్ బైక్ అదుపుతప్పి బోల్తాపడడంతో తీవ్రంగా గాయపడ్డాడు. దీంతో మండల కేంద్రంలోని యెన్నం దవాఖానలో చికిత్స పొందుతున్న మల్లయ్యగౌడ్‌ను మాడ్గుల మండలం బీఆర్ఎస్ ఉపాధ్యక్షుడు జెల్లయాదయ్యగౌడ్‌తో పాటు పలువురు నాయకులు బాధితుడిని పరామర్శించారు. చికిత్స నిమ్తిం తనవంతు సాయంగా యాదయ్యగౌడ్ రూ.5వేలు, బీఆర్ఎస్ కార్యదర్శి మహేశ్ రూ.3వేలు, కాటమయ్యగడ్డయూత్ సభ్యులు రూ.20వేల చొప్పున ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో పలువురు నాయకులు ఉన్నారు.

ఎన్నికల నియమావళిని పాటించాలి

మాట్లాడుతున్న ఎస్సై రవి

చారకొండ, అక్టోబర్ 14: ఎన్నికల నియమావళిని ప్రతిఒక్కరూ తప్పకుండా పాటించాలని ఎస్సై రవి అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్సై మాట్లాడారు. ప్రజలు, నాయకులు శాంతి భద్రతలకు విఘాతం కలుగకుండా సహకరించాలన్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో బెట్ట్ షాపులు నిర్వహిస్తే చర్యలు తప్పవన్నారు. ఎన్నికల నిబంధనలు రాజకీయ పార్టీల నాయకులు పాటించాలని చెప్పారు. సామాజిక మాధ్యమాల్లో ప్రజలను ప్రలోభపెట్టే విధంగా ప్రభావితం చేసే పోస్టులు, రెచ్చగొట్టే విధంగా పెడితే చర్యలు తీసుకుంటామన్నారు. సోషల్ మీడియాపై ప్రత్యేక నిఘా పెట్టినట్లు పేర్కొన్నారు. వాహనదారుల వద్ద ఎలాంటి ఆధారాలు లేకుండా రూ.50వేల కంటే ఎక్కవ నగదు ఉంటే సీజ్ చేస్తామని హెచ్చరించారు.

ఎన్నికల నియమాలను పాటించాలి

వంగూరు, అక్టోబర్ 14: కేంద్రం ఎన్నికల కోడ్ విడుదల చేయడంతో ప్రజలు ఎన్నికల ప్రవర్తనా నియమాలను పాటించాలని ఎస్సై కురుమూర్తి శనివారం ప్రకటనలో కోరారు. ప్రజలు తమ అవసరాల కోసం నగదు తీసుకెళ్లే సమయంలో రూ.50వేలు మించితే సరైన ఆధారాలు చూపించాలన్నారు. లేకుంటే వాటిని సీజ్ చేస్తామన్నారు. రూ.50వరకు తీసుకెళ్లే వారు ఎలాంటి ఆధారాలు చూపాల్సిన అవసరం లేదని, పెద్ద మొత్తంలో తరలించే క్రమంలో సరైన పత్రాలు సమర్పించాలన్నారు. సోషల్ మీడియాలో అనవసర పోస్టులు పెడితే చర్యలు తప్పవన్నారు. మండల ప్రజలు సహకరించాలని ఎస్సై కోరారు.

శనైశ్చరస్వామికి ప్రత్యేక పూజలు

బిజినేపల్లి, అక్టోబర్ 14 : మండలంలోని వడ్డేమాన్‌లో శనైశ్చరస్వామికి శనివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉమ్మడి పాలమూరు జిల్లా నుంచి తెల్లవారుజామున వందలాదిగా భక్తులు ఆలయానికి చేరుకొని స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా శనైశ్చరస్వామికి నువ్వులు, నువ్వుల నూనె, జిల్లేడుపూలు, నల్లటి వస్త్రాలను సమర్పించి దోషాలను తొలగించాలంటే వేడుకున్నారు. అదేవిధంగా సమీపంలోని నందీశ్వరాలయంలో శివలింగానికి రుద్రాభిషేకాలు పంచామృతాభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో విశ్వనాథశాస్త్రి, శాంతకుమార్, ఉమామహేశ్వర్, గోపాల్‌రావు, వీరశేఖర్, చంద్రయ్య, వెంకటేశ్, గోపాల్‌రెడ్డి భక్తులు ఉన్నారు.

శనీశ్వరుడికి పూజలు చేస్తున్న భక్తులు

ఉత్సాహంగా క్రీడోత్సవాలు

కల్వకుర్తి, అక్టోబర్ 14: కల్వకుర్తి పట్టణంలోని గిరిజన గురుకుల బాలికల పాఠశాల/కళాశాలలో మూడు రోజులపాటు నిర్వహించనున్న 4వ జోన్ స్థాయి గిరిజన గురుకుల బాలికల విద్యాసంస్థల క్రీడోత్సవాలు ఉత్సాహంగా కొనసాగుతున్నాయి. క్రీడోత్సవాల్లో భాగంగా రెండోరోజు గురుకులాల విద్యార్థినులు క్రీడల్లో తమ సత్తాను చాటారు. అండర్-14, 17, 19 విభాగాల్లో దాదాపు 700మంది విద్యార్థినులు తమతమ విభాగాల్లో ప్రతిభ కనబర్చారు. ఆదివారంతో క్రీడలు ముగుస్తామని, అదేరోజు విజేతలకు బహుమతులు ప్రదానం చేస్తామని ప్రిన్సిపాల్ సుజాతరావు తెలిపారు.

కబడ్డీ ఆడుతున్న తాండూర్- కలేహర్ జట్లు

ఘనంగా బతుకమ్మ సంబురాలు

విద్యానగర్‌లో బతుకమ్మను పేరుస్తున్న మహిళలు

కల్వకుర్తిరూరల్, అక్టోబర్14: పట్టణంలోని విద్యానగర్‌లో కాలనీవాసులు శనివారం బతుకమ్మ సంబురాలు ఘనంగా నిర్వహించారు. మహిళలు తీరొక్క పూలను సేకరించి అందంగా బతుకమ్మలను పేర్చారు. దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగాతొమ్మిది రోజులపాటు రకరకాల బతుకమ్మలను పేర్చి పూజలు చేయడం ఆనవాయితీగా వస్తోందని తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకలుగా బతుకమ్మ పండగ నిలుస్తుందని మహిళలు పేర్కొన్నారు.

ఎన్నికలనిర్వ హణపై పగడ్బందీ నిఘా పెంచాలి

■ *డివిజన్ రిటర్నింగ్ అధికారి గోపిరాం*

అచ్చంపేట, అక్టోబర్ 14: అసెంబ్లీ ఎన్నికలను పగడ్బందిగా నిర్వహించేందుకు నిఘా వ్యవస్థ మరింత పెంచాలని అచ్చంపేట డివిజన్ రిటర్నింగ్ అధికారి గోపిరామ్ అన్నారు. శనివారం సాయంత్రం అచ్చంపేట ఆర్డీవో కార్యాలయం సమావేశం నిర్వహించారు. డీఎస్పీ క్రిష్ణాకిశోర్, సిఐలు, అన్ని మండలాల ఎస్ఐలు పాల్గొన్నారు. చెక్‌పోస్టులు పెంచి వాహనాల తనిఖీలు, అభ్యర్థుల ప్రచారాలపై నిఘా పెంచడం తదితర అంశాలపై సమావేశంలో చర్చించారు.

సమావేశంలో పాల్గొన్న ఆర్డీవో, డీఎస్పీ, ఎస్ఐలు

రగ్బీ చాంపియన్‌గా మహబూబ్‌నగర్ బాలికల జట్టు

మహబూబ్‌నగర్‌టౌన్, అక్టోబర్ 14 : మహబూబాబాద్‌లో జరుగుతున్న రాష్ట్ర స్థాయి ఎస్‌జీఎఫ్ అండర్-17, 19 టోర్నీలో ఉమ్మడి మహబూబ్‌నగర్ బాలికల జట్టు చాంపియన్‌గా నిలిచింది. ఆదివారం జరిగిన మ్యాచ్‌లో బాలికల జట్టు విజేతగా నిలువగా, అండర్-17 బాలుర జట్టు మూడోస్థానంలో నిలిచించి. రాష్ట్ర స్థాయి ఎస్‌జీఎఫ్ టోర్నీ బాలికల జట్టు చాంపియన్‌గా, బాలుర జట్టు మూడో స్థానంలో నిలువడంతో డీఈవో రవీందర్, అండర్-19 సెక్రటరీ పాపిరెడ్డి, అండర్-17 ఎస్‌జీఎఫ్ సెక్రటరీ రమేశ్‌బాబు, రగ్బీ అసోసియేషన్ సెక్రటరీ నిరంజన్‌రావు, పీడీ వేణుగోపాల్ అభినందించారు.

మందకృష్ణమాదిగ పాదయాత్రకు సంఘీభావం

అచ్చంపేట, అక్టోబర్ 14: మ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణమాదిగ తలపెట్టిన మహాపాదయాత్రకు నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డితో కలిసి సంఘీభావం ప్రకటించారు. ఎస్సీ వర్గీకరణ సాధన అంశంపై చర్చించారు. అనంతరం ఎమ్మెల్యే గువ్వల బాలరాజు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ నుంచి పాదయాత్రకు తరలివచ్చిన మాదిగ ఉద్యోగులు, ఉపకులాలు పాల్గొంటున్నవారందరికీ ధన్యవాదాలు తెలిపారు. పాదయాత్ర విజయవంతం కోసం ప్రభుత్వం పక్షాన, తనపక్షాన కావాల్సిన సహకారం అందిస్తానని ప్రకటించారు.